A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి

APTEL 2023/16425

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 191 బుధవారం 14 ఫిబ్రవరి 2024 పేజీలు 4. వేల :4 /

# అసలు పొత్తు ఉంటుందా..? ఉండదా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 13:

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈ తరుణంలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. మూడు నెలల వ్యవధిలోనే ఎన్నికలు జరగబోతున్నాయి.అయితే ఇప్పటికీ టీడీపీ,బీజేపీ,జనసేన పార్టీల మధ్య పొత్తులు ఓ కొలిక్కి రానటువంటి పరిస్థితి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గద్దె దించేందుకు జనసేన, తెలుగుదేశం పార్టీలు జట్టుకట్టిన సంగతి తెలిసిందే. అయితే అప్పటికే జనసేన పార్టీ బీజేపీతో పొత్తులో ఉంది. అయితే పవన్ కల్యాణ్ బీజేపీతో పొత్తులో ఉన్నప్పుడు యాక్ట్ చేయని విధంగా టీడీపీతో పొత్తు అనంతరం చేస్తున్న తీరు విస్మయానికి గురి చేసింది. టీడీపీ-జనసేన పార్టీల మధ్య సమన్వయ కమిటీలు, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ఇలా అనేక విభాగాలను ఏర్పాటు చేశారు. ఉమ్మడి మేనిఫెస్టోకు సంబంధించి ఒక విభాగాన్ని సైతం ఏర్పాటు చేశారు. అయితే తమతో బీజేపీ కూడా కలిసివస్తే బాగుంటుందని అటు పవన్ కల్యాణ్ ఇటు చంద్రబాబు నాయుడు భావిస్తున్నారు. టీడీపీపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న బీజేపీ పొత్తుకు తొలుత అంగీకరించలేదు. కానీ జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఒత్తిడితో బీజేపీ హైకమాండ్ పొత్తులకు తలొగ్గినట్లు తెలుస్తోంది. ఇదే తరుణంలో చంద్రబాబును ఇరికిన పెట్టేందుకు బీజేపీ ఎత్తుకుపై ఎత్తులు వేస్తున్నట్లు తెలుస్తోంది. పవన్ కల్యాణ్‌ను పావుగా చేసుకుని చంద్రబాబును బీజేపీ ఇరుకున పెట్టేందుకు యత్నిస్తోందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల వల్లే పొత్తులు ఆలస్యం అవుతుందని తెలుస్తోంది.

బీజేపీతో పొత్తుకు సంబంధించి ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతోపాటు కేంద్రహెూంశాఖ మంత్రి అమిత్ షాలతో భేటీ అయిన సంగతి తెలిసిందే. పొత్తులపై గంటన్నరపాటుగా చర్చించారు. అయినప్పటికీ బీజేపీ హైకమాండ్ ఎలాంటి నిర్ణయం ప్రకటించలేదు. అటు చర్చల సారాంశాన్ని కూడా చంద్రబాబు నాయుడు బయటపెట్టడం లేదు. దీంతో అసలు ఢిల్లీలో ఏం జరుగుతుందో అన్న ఆందోళన మూడు పార్టీలలో నెలకొంది. అసలు పొత్తు పొడుస్తోందా..? పొత్తు ఉండదా?పోనీ టీడీపీ-జనసేన పార్టీల మధ్యనైనా పొత్తు ఉంటుంది కదా అనే కొత్త సందేహాలు నెలకొన్నాయి.అయితే టీడీపీతో పొత్తుపై బీజేపీ హైకమాండ్ ఇంకా ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదని తెలుస్తోంది. అటు పొత్తు ఉండాలంటే బీజేపీ అగ్రనేతలు పెట్టిన కండీషన్లపై చంద్రబాబు ఆలోచన చేస్తారని అన్నారని.. అలాగే చంద్రబాబు నాయుడు డిమాండ్లపైనా బీజేపీ పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది.

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు బీజేపీ హైకమాండ్ కొన్ని కండీషన్లు పెట్టినట్లు తెలుస్తోంది. జనసేన, బీజేపీకి కలిపి 50 అసెంబ్లీసీట్లు ఇవ్వాలని ప్రతిపాదన పెట్టినట్లు తెలుస్తోంది. అదే తరుణంలో 10 లోక్‌సభ స్థానాలు కూడా ఇవ్వాలని కోరినట్లు తెలుస్తోంది. దీంతో చంద్రబాబు నాయుడు, బీజేపీ హైకమాండ్ వద్ద చర్చలు అక్కడితోనే ముగిసినట్లు తెలుస్తోంది. ఈ కండీషన్స్ వెనుక బీజేపీ పెద్ద ప్లాన్ ఉందని తెలుస్తోంది. బీజేపీ, జనసేన మద్దతు లేకుండా సింగిల్‌గా టీడీపీకి మ్యాజిక్ ఫిగర్ రాకుండా చెయ్యాలనే ఆలోచనలో బీజేపీ ఉన్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే టీడీపీకి కేవలం 120 లేదా 130 సీట్లకు మాత్రమే పరిమితం చేయాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

జనసేన పార్టీ టికెట్లపై పవన్ కల్యాణ్ కసరత్తు: 30 మంది దాదాపు ఖరారు

జనసేనాని పవన్ కల్యాణ్ కోసం ప్రత్యేక హెలికాప్టర్.. ఇక దబిడి దిబిడే

ఈనెల 22న సైకిలెక్కనున్న వైసీపీ సిట్టింగ్ ఎంపీ

మళ్లీ ఢిల్లీకి చంద్రబాబుబీజేపీ, జనసేన పార్టీలకు 50 సీట్లు ఇవ్వాలని బీజేపీ హై కమాండ్ కోరడంతో చంద్రబాబు నాయుడు ఆలోచనలో పడినట్లు తెలుస్తోంది.ఇదే సమయంలో చంద్రబాబు నాయుడు సైతం బీజేపీ హైకమాండ్ వద్ద పలు డిమాండ్ పెట్టినట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో పోలీసు, ఐటీ సపోర్ట్ ఇవ్వాలని కోరినట్లు తెలుస్తోంది. అలాగే శాశ్వత ప్రాతిపదికన ఏపీ అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇవ్వాలని చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది. వీటిపై స్పష్టత ఇవ్వకుండా సీట్ల పంపకాలపై ముందుకు వెళ్లలేమని చంద్రబాబు నాయుడు క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తోంది. బీజేపీ హైకమాండ్ షరతులు, చంద్రబాబు వినతులపై పవన్ కల్యాణ్‌తో చర్చించినట్లు తెలుస్తోంది. ఈనెల 13న చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ భేటీ అయి టికెట్లు, సీట్ల సర్దుబాటుపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ రెండు రోజుల్లో టికెట్ల సర్దుబాటుపై పవన్ కల్యాణ్‌తో చర్చించిన అనంతరం చంద్రబాబు నాయుడు మరోసారి ఢిల్లీ వెళ్తారే ప్రచారం జరుగుతుంది. అనంతరం పొత్తులపై క్లారిటీ ఇస్తారని ప్రచారం జరుగుతుంది

# మోడీ ప్రభుత్వం గుడ్ న్యూస్..

## -300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్..!



ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ ఫిబ్రవరి 13:

కాలుష్యాన్ని తగ్గించడానికి, సహజ వనరుల క్షీణతను నివారించడానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించడంపై దృష్టిసారించింది.దీని కింద.. ఇప్పటికే సోలార్ రూఫ్‌టాప్ పథకాన్ని దేశవ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇందులో భాగంగా వినియోగదారుల ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్లేట్లను అమర్చనున్నారు. దీనిద్వారా వారు సౌర విద్యుత్తును వినియోగించుకోవడంతోపాటు.. కరెంటు బిల్లులు భారం కూడా తగ్గుతుంది. అయితే, సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి సామాన్య పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించడం కోసం కేంద్ర ప్రభుత్వం.. 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన' పథకానికి శ్రీకారం చుట్టినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఈ స్కీమ్‌తో దేశవ్యాప్తంగా కోటి ఇళ్లకు నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మోదీ వెల్లడించారు. ఇందుకోసం %జూ ఎంబతీఎఖస్త్రష్ఖుతీ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అయితే, సోలార్ రూఫ్‌టాప్ పథకం కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి.. ఏ విధంగా దానిని పూర్తిచేయాలి అనే వివరాలను ఇప్పుడు తెలుసుకోండి.

వెబ్‌సైట్లో పొందుపర్చిన వివరాల ప్రకారం.. రూఫ్‌టాప్ సోలార్ కోసం ఇలా అప్లై చేసుకోవాలి..? ముందుగా ఈ ( %జూ ఎంబతీఎఖస్త్రష్ఖుతీ.స్త్రశీజ.ఱఅ% ) పోర్టల్‌లో పేరును రిజిస్టర్ చేసుకోవాలి. ఇందుకోసం మీ రాష్ట్రం, విద్యుత్ సరఫరా చేసే కంపెనీ వివరాలను ఎంచుకోవాలి. మీ విద్యుత్ కనెక్షన్ కన్స్యూమర్ నంబరు, మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీని ఎంటర్ చేయాలి. పోర్టల్‌లో ఉన్న నియమ నిబంధలను అనుగుణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి.

ఆ తర్వాత కన్స్యూమర్ నంబర్, మొబైల్ నంబర్ తో వెబ్సైట్లో లాగిన్ అవ్వాలి.. అక్కడ రూఫ్‌టాప్ సోలార్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. అనంతరం దరఖాస్తు పూర్తి చేసి డిస్కమ్ నుంచి అనుమతులు వచ్చేవరకు వేచి చూడాల్సి ఉంటుంది. అనుమతి వచ్చిన తర్వాత మీ డిస్కమ్‌లోని నమోదిత విక్రేతల నుంచి సోలార్ ప్లాంట్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి.

ఇన్‌స్టాలేషన్ పూర్తయిన తర్వాత, ఆ ప్లాంట్ వివరాలను పోర్టల్‌లో సమర్పించి నెట్ మీటర్ కోసం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి. నెట్ మీటర్‌ను ఇన్‌స్టాల్ చేసిన తర్వాత డిస్కమ్ అధికారులు తనిఖీలు చేస్తారు. అనంతరం పోర్టల్ నుంచి కమిషనింగ్ సర్టిఫికేట్ జారీ చేస్తారు.

ఈ రిపోర్ట్ పొందిన తర్వాత మీ బ్యాంకు ఖాతా వివరాలతో పాటు క్యాన్సిల్డ్ చెక్‌ను ఆన్లైన్ పోర్టల్‌లో సబ్మిట్ చేయాలి. 30 రోజుల్లోగా మీ ఖాతాలో సబ్సిడీ జమ అవుతుంది. వివరాల కోసం సంబంధిత అధికారులను సంప్రదించాలి

# టిడిపి రాజ్యసభకు పోటీ పెట్టకపోతేనే వైసీపీ ఏడవ జాబితా విడుదల..!!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 13: జగన్ మోహన్ హన్ రెడ్డి ఏడో జాబితా విడుదల చేయడానికి టెన్షన్ పడుతున్నారు. రెండు, మూడు రోజులకు ఓ జాబితా విడుదల చేస్తూ వచ్చారు కానీ ఇప్పుడు మాత్రం ఆగిపోయారు.దీనికి కారణం రాజ్యసభ ఎన్నికలు . టీడీపీ పోటీ పెట్టకపోతే ఏ సమస్యా ఉండదు. కానీ టీడీపీ పోటీ పెడుతుందా లేదా అన్నదానిపై మాత్రం స్పష్టత లేదు. పోటీ చేయడానికి అవసరమైన దరఖాస్తు రెడీ చేశారు. అభ్యర్థి ఎవరన్నది ఖరారు చేసి నామినేషన్ వేయడమే మిగిలింది.

టీడీపీ పోటీ చేస్తే ఓటింగ్ జరుగుతుంది. ఆ ఓటింగ్ జరిగితే ఎన్నిక పూర్తయ్యే వరకూ జగన్ రెడ్డికి టెన్షన్ ఉంటుంది. ఎమ్మెల్యేల ఓట్లను కాపాడుకోవడానికి చేయగలిగినంత చేయాలి. కొత్తగా ఎలాంటి జాబితాలను ప్రకటించలేరు. అలా ప్రకటిస్తే మరింత మంది దూరమవుతారు. అయితే జగన్ రెడ్డి నమ్మక ద్రోహం గురించి తెలిసిన చాలా మందికి ఇప్పటికీ .. తమకు టిక్కెట్ ఇస్తారా లేదా అన్నదానిపై ఓ స్పష్టత ఉంది. వారెలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది కీలకంగా మారింది.

టీడీపీ రాజ్యసభ పోటీ విషయంలో గుంభనంగా వ్యవహరిస్తోంది. పోటీ పెడతామో లేదో %శా% బయటకు చెప్పడం లేదు. తెలియనివ్వడం లేదు. వైసీపీకి ఇదే పెద్ద టెన్షన్ లా ఉంది. ఎన్నికల ప్రక్రియ మధ్యలో ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేయలేరు. వేసినా ఓటర్ల లిస్ట్ ప్రకారం వారికి ఓటు ఉంటుంది. ఈ ప్రకారం చూస్తే మరో ఇరవై మంది ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్ చేస్తే టీడీపీ అభ్యర్థి గెలుస్తారు. ఆ ఇరవై మంది టచ్ లో ఉన్నారని టీడీపీ అనుకుంటే అభ్యర్థిని నిలబెట్టే అవకాశం ఉంది. టీడీపీ అభ్యర్థి గెలిస్తే%శా% వైసీపీ ముందుగానే ఓడిపోయినట్లవుతుంది.


## బల్ల పైన బులుగు బటన్.. బల్ల కింద రెడ్ బటన్..

# ఇది అసలు రహస్యం...!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 13: తెలుగు దేశం పార్టీ - జనసేన పార్టీ ప్రభుత్వం ఏర్పడగానే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హామీ ఇచ్చారు.ఉద్యోగాలు ఆలస్యం అయిన క్రమంలో నిరుద్యోగ భ్రుతి కూడా ఇస్తామని చెప్పారు. స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. ముగ్గురు పిల్లలు ఉన్నా రూ.45 వేల రూపాయలు ఇస్తామని వివరించారు. రైతుల కోసం వారి ఆత్మహత్యలు తగ్గించడానికి రూ.20 వేల ఆర్థిక సాయం చేస్తామని వివరించారు. ఏటా ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఫ్రీగా మహిళలకు ఇస్తామని వివరించారు. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. 18 నుంచి 59 ఏళ్ల వయసు కలిగిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని వివరించారు. ఐదేళ్లలో రూ.90 వేలు వారికి వస్తాయని వివరించారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని పాలకొండలో నారా లోకేశ్ శంఖారావం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ సీపీ అధినేత, సీఎం జగన్ పైన విమర్శలు చేశారు.

సీఎం జగన్ విశాఖపట్నంలో కట్టుకున్న ప్యాలెస్ను తాము అధికారంలోకి రాగానే ప్రజలకు అవసరం కలిగే భవనంలాగా మారుస్తామని నారా లోకేశ్ చెప్పారు. విశాఖ ఉక్కు ప్లాంటుపై జగన్ ధోరణిని లోకేశ్ విమర్శించారు. అవసరమైతే విశాఖ ఉక్కు ప్లాంటును తామే కొనుగోలు చేస్తామని వివరించారు. "జగన్ జైలుకెళ్తే రోజుకొక కుంభకోణం బయటపడింది. అదే చంద్రబాబు జైలుకు వెళ్తే ఆయన చేసిన మంచి పనులు బయటికి వచ్చాయి. జగన్ ను చూస్తే బిల్డప్ బాబాయ్ గుర్తుకు వస్తాడు. వైఎస్ఆర్ సీపీకి అంతిమయాత్ర మొదలైంది. షర్మిల ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆరోపణలు చేస్తుంటే పేటీఎం కుక్కలు ఆమెపై వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారు. పేటీఎం కుక్కల పేర్లు కూడా నా రెడ్ బుక్ లో ఉన్నాయి. ఎన్నికల తర్వాత జగన్ పక్క రాష్ట్రానికి పారిపోతాడు. ఆ తర్వాత మీ పరిస్థితి ఏంటో ఊహించుకోండి.

జగన్ పథకాల పేరుతో బులుగు బటన్ నొక్కగానే అకౌంట్ లో డబ్బులు పడుతుంటాయి. బల్ల కింద రెడ్ బటన్ నొక్కగానే



ఇచ్చినవన్నీ లాగేసుకుంటాడు. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు పెంచాడు. అన్ని ధరలు పెంచాడు. జగన్ కటింగ్ మాస్టర్ లా పేరు తెచ్చుకున్నాడు. అన్న క్యాంటీన్లు కట్, పెన్షన్లు కట్, నిరుద్యోగ భ్రుతి కట్, పండుగ కానుకలు కట్, విదేశీ విద్య, రైతులకు రావాల్సిన గిట్టుబాటు ధరలు కట్ లాంటి పదుల సంఖ్యలో పథకాలను కట్ చేశాడు. ఇంకో రెండు నెలలు మాత్రమే ఓపిక పట్టండి.. జగన్ కట్ చేసిన పథకాలన్నీ మేం మళ్లీ పునరుద్ధరిస్తాం" అని లోకేశ్ మాట్లాడారు.

మనం ఎప్పుడూ తన్నే దున్నపోతు జోలికి వెళ్లం. ఎందుకంటే దగ్గరికి వెళ్తే అది తంతుంది కాబట్టి. కాని పాలిచ్చే ఆవు దగ్గరికి మాత్రం వెళ్తాం. ఇంకా కొంచెం ఎక్కువ పాలివ్వమని అడుగుతాం. ఇక్కడ తన్నే దున్నపోతు వైసీపీ ప్రభుత్వం.. పాలిచ్చే ఆవు తెలుగు దేశం పార్టీ.



# యుద్ధానికి మేము సిద్ధమంటున్న జనసేన అధినేత..!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 13: ఏపీలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల రణరంగంలోకి దిగుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో టీడీపీ - జనసేన కూటమిని అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా రెండు పార్టీల్లోని అగ్ర నేతలు కసరత్తు చేస్తున్నారు.ఇప్పటికే అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో జోరుగా ఉంది. నాన్ స్టాప్‌గా ఎలక్షన్ కాంపైన్ చేస్తోంది.అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను వరుసగా ప్రకటిస్తోంది. అంతేకాదు వైసీపీ అభ్యర్థులు అప్పుడే ఎన్నికల ప్రచారంలోకి దిగారు. నియోజకవర్గాల్లో చక్కర్లు కొడుతున్నారు. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ హల్‌చల్ చేస్తున్నారు. మరోవైపు చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు నారా లోకేశ్ సైతం ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. కానీ జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాత్రం కిమ్మనడం లేదు...

# యుద్ధానికి మేము సిద్ధమంటున్న జనసేన అధినేత..!



౦ అసలు కాంపైన్‌పై ప్రకటన కూడా చేయడం లేదు. ఇంకెప్పుడు అభ్యర్థుల ప్రకటన.. ఇంకెప్పుడు ఎన్నికల ప్రచారం అంటూ పెదవి విరుస్తున్నారు. ఇలాంటి తరుణంలో జనసేన పార్టీ అధినేత ఎన్నికల ప్రచారానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ప్రచారానికి పవన్ కల్యాణ్ సన్నద్ధమవుతున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ పర్యటనల నిమిత్తం ప్రత్యేక హెలికాప్టర్ సైతం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇక పవన్ కల్యాణ్ ఎన్నికల సమరానికి సై అంటున్నారని ఇక గ్రౌండ్‌లోకి దిగుతారని అంటున్నారు.

జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికలకు సంబంధించి ఎలక్షన్ కాంపైన్ స్టార్ట్ చేయబోతున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇప్పటికే జిల్లాల వారీగా పర్యటనలకు సంబంధించి కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇకపోతే ప్రతీ నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన ఉండేలా జనసేన పార్టీ ఏర్పాట్లు చేస్తోంది. పవన్ కల్యాణ్ పర్యటనకు సంబంధించి ఇప్పటికే ప్రత్యేకంగా హెలికాప్టర్‌ను సైతం సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ మేరకు రాష్ట్ర లో 175 నియోజకవర్గాలలోహెలికాప్టర్ ల్యాండింగ్‌కి అనువైన ప్రదేశాలు గుర్తించినట్లు తెలుస్తోంది.

జనసేనాని పవన్ కల్యాణ్ ప్రతి జిల్లాలో 3సార్లు పర్యటించాలని నిర్ణయించుకున్నట్లు పార్టీ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. మొదటి పర్యటనలో జిల్లా ముఖ్యనేతలతో సమీక్షలు నిర్వహించనున్నారు. అనంతరం నియోజకవర్గాలలో పర్యటించేందుకు ఏర్పాట్లు చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల ప్రచారం ఉభయగోదావరి జిల్లాల నుంచే శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలుస్తోంది. ఈనెల 14 నుంచి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన ప్రారంభం కాబోతుందని తెలుస్తోంది. ఈనెల 17 వరకు ఉభయగోదావరి జిల్లాల్లోని ముఖ్య నేతలతో భేటీ అవుతారు. ఈ నెల 14న భీమవరంలో విష్ణ కాలేజీలో హెలీ ప్యాడ్ సిద్ధం చేశారు. విష్ణ కాలేజీలో పశ్చిమ గోదావరి జిల్లా నాయకులతో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించనున్నారు. ఈ నెల 15న గురువారం అమలాపురంలో జిల్లా ముఖ్యనేతల పవన్ కల్యాణ్ భేటీ కానున్నారు. ఈ 16న కాకినాడలో మరోసారి సమీక్షలు చేయనున్నారు. అనంతరం ఈ నెల 17న శనివారం రాజమండ్రిలో పార్టీ ముఖ్యులతో సమావేశంకానున్నారు.రాత్రికి తిరిగి మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయానికి చేరుకుంటారని తెలుస్తోంది.

మరోవైపు జనసేన పార్టీ అభ్యర్థుల ఎంపికపై జనసేనాని పవన్ కల్యాణ్ కసరత్తు మ్నొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటికే జనసేన పార్టీ పోటీ చేసే రెండు నియోజకవర్గాలను పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి రాజోలు, రాజానగరం నియోజకవర్గాలలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా మిగిలిన నియోజకవర్గాలపై కూడా ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రతీ జిల్లా నుంచి రెండు స్థానాలను జనసేనకు కేటాయించాలని పవన్ కల్యాణ్ ప్రపోజల్ పెట్టినట్లు తెలుస్తోంది. అలా కానీ పక్షంలో 40 స్థానాలకు తగ్గకుండా జనసేన పార్టీ పోటీ చేస్తుందని పవన్ కల్యాణ్ తెలియజేస్తున్నారు. ఈ మేరకు ఏయే నియోజకవర్గాలలో పోటీ చేస్తారో ఆ నియోజకవర్గాలలో అభ్యర్థుల ఎంపికపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. సీట్ల సర్ధుబాటు విషయంలో ఉభయగోదావరి జిల్లాల నేతలతో ఇప్పటికే చర్చలు ముగిసినట్లు తెలుస్తోంది. ఇక మిగిలిన జిల్లాలపై కూడా పవన్ కల్యాణ్ కసరత్తు చేస్తున్నారని తెలుస్తోంది.

జనసేన పార్టీ టికెట్లపై పవన్ కల్యాణ్ కసరత్తు: 30 మంది దాదాపు ఖరారు

జనసేన నేత, నటుడు పృథ్వీరాజ్

30 మందితో తొలి జాబితా జనసేనాని పవన్ కల్యాణ్ ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 30 మంది అభ్యర్థుల ఎంపికను ఫైనలైజ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ముప్పై మంది అభ్యర్థులకు సంబంధించి బ్యాక్ గ్రౌండ్ వెరిఫికేషన్ సైతం పూర్తి అయినట్లు తెలుస్తోంది. మిగిలిన అభ్యర్థుల ఎంపికపై పవన్ కల్యాణ్ ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.మ్నొత్తం 40 మంది జాబితాను రూపొందించి దాన్ని చంద్రబాబుకు అందించి చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడిగా కలిసి ఓ నిర్ణయం తీసుకుని అభ్యర్థులను ప్రకటిస్తారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే టీడీపీ సైతం 100 అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇక బీజేపీతో పొత్తు కుదిరితే బీజేపీకి 5 నుంచి 8 స్థానాలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అనంతరం ఉమ్మడిగా అభ్యర్థులను ఫైనలైజ్ చేసి ఈనెల 18 లోపు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన -ఇన్చార్జి దద్దాల

### -పేద ప్రజలకు విద్య వైద్యం అందించడంలో వైసిపి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుంది-దద్దాల

కనిగిరి ఫిబ్రవరి 13

కనిగిరి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నేడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అందజేశారు కృష్ణమాచారి 70000 మూలే కోటయ్య 120000 సగిటి ఈశ్వరమ్మ 120000 లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రాగ వారికి నేడు పార్టీ కార్యాలయంలో అందజేశారు ఈ సందర్భంగా ఇన్చార్జి దర్గాలనారాయణ యాదవ్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని అన్నారు పేదవాడికి మెరుగైన విద్య మెరుగైన వైద్యం అందించడంలో ముందుంటుందని అన్నారు ప్రజలందరూ జగనన్నకు 2024వ సార్వత్రిక ఎన్నికల్లో బ్రహ్మరథం పడతారని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, విజిలెన్స్ కమిటీ సభ్యులు కనిగిరి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు పీసీ పల్లి ఎంపీపీ జఫన్యా పీసీపల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి పిసిపల్లి మండల పార్టీ అధ్యక్షులు బోర్రారెడ్డి, వైసీపీ ఎస్సీ నాయకులు కల్వకుర్తి చంద్ర, మండాది కృష్ణారెడ్డి, దామిరెడ్డి నాగేంద్రారెడ్డి, భూమి రెడ్డి కొండారెడ్డి లక్కిరెడ్డి హనుమారెడ్డి పోతు రమణారెడ్డి కనిగిరి నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు దాదిరెడ్డి మాలకొండ రెడ్డి,ములే గోపాల్ రెడ్డి, వైసీపీ నాయకులు కటికల వెంకటరత్నం, కమతం రమణారెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు





## ఇంచార్జ్ దద్దాలను కలిసిన నూతన ఎస్సై

కనిగిరి ఫిబ్రవరి 13

కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసిపుష్పగుచ్చం తో సన్మానించిన చంద్రశేఖరపురం ఎస్సై జి ప్రేమ్ కుమార్ ఈ కార్యక్రమంలో పి డి సి సి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి కటికల వెంకటరత్నం ఓకే రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రైలులో భారీగా పట్టుబడ్డ బంగారు నగలు

నరసరావుపేట

రైలులో భారీగా బంగారం,నగదు పట్టుకొన్న నరసరావుపేట రైల్వే పోలీసులు..

391గ్రాముల బంగారం,రూ.11.14లక్షల నగదు,స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసిన పోలీసులు.రానున్న ఎన్నికల దృష్ట్యా నిర్వహించిన తనిఖీల్లో భాగంగా వినుకొండ నుండి గుంటూరు వెళ్లే కాచిగూడ రైల్లో మార్గం మధ్యలో నరసరావుపేట సమీపంలో సదరు వ్యక్తుల వద్ద బిల్లు లేకుండా అక్రమంగా తరలిస్తున్నా నగదు,బంగారం స్వాధీనం..ఈ ఘటనలో గుంటూరుకు చెందిన దోసపాటి మోహనరావు, గుజరాత్ కు చెందిన ఆనంద్ కుమార్ లపై కేసు నమోదు..వీరిరువురు విజయవాడలో శాంతి జ్యుయాలర్స్ లో గుమస్తాలుగా పని చేస్తూన్నారు..

## ప్రారంభోత్సవానికి వైకాపా కార్యాలయం

బెల్లంకొండ

బెల్లంకొండ మండలం నాగిరెడ్డి పాలెం గ్రామంలో నూతనంగా వైకాపా మండల కార్యాలయం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. రానున్న ఎన్నికల సరళిని దృష్టిలో ఉంచుకొని వైకాపా కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు.ప్రారంభోత్సవం అనంతరం కార్యాలయం నుండి పార్టీ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ప్రధాన రహదారి పక్కనే ఉండటంతో పార్టీ శ్రేణులకు కూడా బాగా కలిసొస్తుందని భావిస్తున్నారు. త్వరలోనే పార్టీ కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు ప్రారంభిస్తారని పార్టీ శ్రేణులు చెబుతున్నారు.

## శంభులింగేశ్వర స్వామికి మాజీ ఎమ్మెల్యే విరాళం

### -అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సాయం

బెల్లంకొండ

బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శంబులింగేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవ మహా అన్నదాన కార్యక్రమం బుధవారం నిర్వహిస్తున్న సందర్భంగా పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ రూ.1,20 వేలు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు. స్వామివారి పునర్నిర్మాణం నుండి ఆలయ కార్యక్రమాల్లో కొమ్మాలపాటి శ్రీధర్ తన వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నారని నాయకులు తెలిపారు.అందించిన వారిలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మస్తాన్ షరీఫ్ టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ బెల్లంకొండ సర్పంచ్ సముద్రం మండల బీసీ సెల్ కన్వీనర్ గుంజ గంగారావు గ్రామ పార్టీ అధ్యక్షుడు రాంబాబు తీగ వెంకయ్య చెరుకుపల్లి శీను ముద్దమంగయ్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ కుమార్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం

-తొలిసారి పార్లమెంటు అభ్యర్థిగా బిసిలకు దక్కిన అవకాశం

- బీసీల ద్రోహి లావు శ్రీకృష్ణదేవరాయలు - పార్లమెంట్లో పరిధిలోని బీసీల ఓట్లు ఎలా అడుగుతాడు.
- నరసరావుపేట ను బీసీలకు ఇవ్వటం ఇష్టంలేకే లావు వైసీపీని వదిలి వెళ్ళిపోయారు.
- 14వ తేదీన జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి : మంత్రి అంబటి పిలుపు




సత్తనపల్లి

చారిత్రాత్మకమైన నరసరావుపేట పార్లమెంటు స్థానం లో తొలిసారిగా బడుగులకు అవకాశం వచ్చిందని, బలమైన కేడర్ ఉన్న వైసిపి బడుగు, బలహీనవర్గాల శ్రేణులు అనిల్ కుమార్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. 14వ తేదీన నరసారావు పేట లో జరగనున్న వైఎస్ఆర్సిపి బహిరంగ సభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి అంబటి మాట్లాడుతూ నరసరావుపేట లోక్ సభ స్థానం నుంచి బడుగు, బలహీనవర్గాలకు అవకాశ మిద్దామంటే.. అది నచ్చని ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు ఏకంగా వైఎస్సార్సీపీని వదిలి వెళ్లిపో యారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సోషల్ ఇంజనీరింగ్ లో భాగంగా కీలక పదవులివ్వాలన్న ఆశయంతో పనిచేస్తున్న సీఎం జగన్.. ఈసారి నరసరావుపేట లోక్ సభ స్థానాన్ని బీసీలకు కేటాయించారు. లావు శ్రీకృష్ణ దేవరాయలను గుంటూరు నుంచి పోటీ చేయాలని సీఎం జగన్ సూచించారు. కానీ నరసరావుపేట స్థానాన్ని బీసీలకు కేటాయించడం ఇష్టం లేక లావు వైఎస్సార్సీపీనే వదిలే శారు. ఇలాంటి వ్యక్తి బీసీ ద్రోహి కాదా? పార్లమెంటు పరిధిలో బీసీల ఓట్లు లావు అలా అడుగుతాడో చూద్దాం అన్నారు. బిజెపి నేతలతో కలిసి వచ్చిన తర్వాత ప్రతిపక్ష పార్టీలు తీవ్ర గందరగోళంలో ఉన్నాయని మంత్రి అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు. జనసేన.. బీజేపీతో పొత్తులో ఉందో, టీడీపీతో ఉందో తెలియని పరిస్థితి ఆ పార్టీ నాయకుల్లో ఉందన్నారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ఇద్దరూ కలిసి సభ ఏర్పాటు చేసుకోలేక అయోమయంలో ఉన్నారని చురకలాంటించారు. విద్యావంతుడు, రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనిల్ కుమార్ ను నరసరావుపేట నుంచి వైఎస్సార్సీపీ తర పున అఖండ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ నెల 14న నరసరావుపేటలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం వైఎస్ఆర్సిపి బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను , స్టిక్కర్లను మంత్రి అంబటిబీ,నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు , ముప్పాళ్ళ మండల కన్వీనర్ నక్క శ్రీనివాసరావు , మర్రి సుబ్బారెడ్డి, బాసు లింగారెడ్డి ,తేలుకుట్ల చంద్రమౌళి, లోక మాధవ్, గద్దం బుల్లోడు, అయ్యప్ప తదితరులు ఉన్నారు

## పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలోని కీచక పోలీస్ కానిస్టేబుల్

దాచేపల్లి




దాచేపల్లి పట్టణానికి చెందిన వివాహితపై దాచేపల్లి పోలీస్ స్టేషన్ చెందిన కానిస్టేబుల్ వెంకట్ నాయక్ లైంగిక వేధింపులకు పాల్పడినాడంటూ బోరున ఆవేదన వ్యక్తం చేసిన మహిళ.తన భర్తను పోలీస్ స్టేషన్లో వేసి కొట్టి , నన్ను ఇలా శారీరకంగా వాడుకొన్న కానిస్టేబుల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ మహిళ డిమాండ్‌తాను మూడు నెలల గర్భిణిగా ఉన్న సమయంలో సెక్సువల్ హెరాస్మెంట్ చేయడంతో తన గర్భం కూడా పోయిందంటూ మహిళ ఆవేదననా పాపని గదిలో వేసి ముందు బంధించి , నాపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని మహిళ ఆవేదన...రాష్ట్రంలో దిశా చట్టం అమలవుతుందా , లేదా అంటూ మహిళ ఆవేదన.

# నంద్యాల జిల్లాలో ప్రకంపనలు రేపుతున్న గంగులప్రతాప రెడ్డి.

**-ముచ్చమటలు పోయిస్తున్న గంగుల. -ఇంతకు ఏ పార్టీ నుంచి భరీలోకి దిగబోతున్నారు.**
**-గ్రేటర్ రాయలసీమ సమస్యలు అజెండా. -ఆరు జిల్లాలకు కృష్ణ జలాలే నా ప్రధాన అజెండా.**
**-2024లో పోటీలో ఉండి తీరుతా. - యువకుల కంటే ముందుగా పరిగెడుతున్న గంగుల.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఫిబ్రవరి 13:
జాతీయ స్థాయిలో గుర్తింపు కలిగిన సీమ రాజకీయ నాయకుల్లో గంగుల ప్రతాప్ రెడ్డి ఒకరు. ఈయన ఆళ్లగడ్డ నియోజకర్గం ఎమ్మెల్యేగానూ, నంద్యాల ఎంపీగానూ రాజ్యసభ సభ్యుడిగానూ ఎన్నికై 30 నుంచి 40 సంవత్సరాల పాటు చట్టసభల్లో చక్రం తిప్పిన నేత. రాయలసీమ సమస్యల పై ముఖ్యంగా కృష్ణ జలాల పంపిణీ పై సంపూర్ణ అవగహన కలిగిన అతి స్వల్ప సంఖ్య కలిగిన నాయకుల్లో ప్రతాప్ రెడ్డి ఒకరు. వయస్సు అధికంగా ఉన్న యువకులతో పోటీపడుతూ రెండు మాసాల తరువాత జరిగే ఎన్నికల్లో నంద్యాల పార్లమెంట్ నుంచి పోటీ చేసి తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ఉరుకులు, పరుగులు తీస్తున్నారు. ఏ గుర్తింపు కలిగిన ప్రధాన పార్టీ టిక్కెట్ ఇచ్చిన పోటీ చేస్తానని లేని పక్షంలో ఆళ్లగడ్డ అసెంబ్లీకి కానీ, నంద్యాల పార్లమెంట్‌కు కానీ ఇండిపెండెంట్‌గా పోటీ చేసే యోచనలో ఉన్నారు. ఆళ్లగడ్డ పెద్దాయనగా పిలిచే గంగుల ప్రతాప్ రెడ్డి స్థానిక సమస్యలతో పాటు కృష్ణ జలాలు గ్రేటర్ రాయలసీమకు అందించాలనే లక్ష్యంతో పోటీ చేయబోతున్నారు. ఈ సారి ఎన్నికల్లో



పోటీచేసి విజయం సాధిస్తే ప్రజా సమస్యలను సభ దృష్టికి తేగలనని కుండా బద్దలు కొట్టి చెపుతున్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంతో పాటు పార్లమెంట్ పరిధిలోని నందికొట్కూర్, శ్రీశైలం, బనగానెపల్లె, నంద్యాల, డోన్, పాణ్యం నియోజకవర్గాల్లో బలమైన రాజకీయ నాయకులతో సంబంధాలు ఉన్నాయి.

ఆయన బరిలోకి రావడంతో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఎవరి ఓట్లు చీల్చి విజయం సాధిస్తారోనన్న భయం వారిని వెంటాడుతున్నది. ముక్కు సూటిగా పోయ్యే ప్రతాప్ రెడ్డి ఒక్కొక్క సారి ఎవరు చెప్పిన వినని నైజం .. ఆయన ఒకసారి నిర్ణయం తీసుకుంటే మానుకోవడం చాల కష్టం .అందువల్ల బలమైన వర్గం కలిగిన ప్రతాప్ రెడ్డిని యుద్ధంలో నుంచి ఉపసంహరించడం చాల కష్టమని విజయమో వీర స్వర్గమో తేల్చుకునే వ్యక్తి కావడం వల్లే జాతీయ స్థాయి గుర్తింపు పొందారని రాజకీయ విశ్లేషకుల అంచన. ఇటీవల ఆయన ఇస్తున్న యూట్యూబ్ మీడియా ఇంటర్వ్యూలు వైరల్ కావడం వెనుక ఆయన చెప్పే అంశాల పై ఆసక్తి ఎంత అన్నది తెలుస్తుంది%ా% గంగుల చాల లోతైనా రాజకీయ నాయకుడు ఆయన అంతరంగం పసిగట్టడం ఎంతో కష్టం .ఏదో ఒక ప్రధాన పార్టీలో గట్టి హామితోనే బరిలోకి దిగుతున్నారనే అంచన కుడా రాజకీయ వర్గాల్లో ఉంది. మొత్తం మీదా ఆయన పోటీ పై సర్వత్ర చర్చలు సాగుతున్నాయి.



# ఎరుకల కులస్తుల కడుపు కొడుతున్న అటవీ అధికారులు

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 13:
ఎరుకలి కులస్తులు నంద్యాల జిల్లాలో అన్ని గ్రామాలలో నివసిస్తున్నారు. వారి కులవృత్తి గంపలు, బుట్టలు అల్లుట. 50 శాతం మాత్రమే కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. కులవృత్తి అంతరించిపోతున్నందున మరికొందరు పట్నాలందు వాచ్మెన్, గౌండ, హెూటల్,ఇతరత్రా కూలి పనికి వెళ్లి జీవిస్తున్నారు వీరు అడవిపై ఎదురు తెచ్చుకుని బుట్టలు అల్లేవారు వెదురును సెంట్రల్ గవర్నమెంట్ వారు గడ్డితో సమానమని పర్మిషన్ ఇచ్చారు పర్యావరణం లో కాలుష్యం పెరిగినందున ప్లాస్టిక్ డ్రమ్ములు డబ్బాలు నిషేధించడం వల్ల వీరు ఎదురు పై బుట్టలు గంపలు అల్లి పర్యావరణాన్ని కాపాడుతున్నారు. పర్యావరణానికి అవసరమైన వస్తువులు తయారు చేస్తుంటే వారి జీవన విధానం అయిన గంపలు బుట్టలు అల్లుతుంటే ఫారెస్ట్ అధికార వారు వారిపై కేసులు పెట్టి వారిని భయభ్రాంతులను చేస్తున్నారు. వారు అల్లిన సామాగ్రిని రవాణా చేస్తుంటే ఫారెస్ట్ అధికారులు పట్టుకొని ఫారెస్ట్ ఆఫీసు నందు నిర్బంధం చేసి 24 గం లో పి ఓ ఆర్ రాయాలి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పి ఓ ఆర్ రాయకుండా రెండు నెలల అయినా గాని వాహనాలను పెనాల్టీ రూపం లో తనకు ఇష్టం వచ్చినట్లుగా పెనాల్టీలు వేస్తున్నాడు ప్రభుత్వ పెనాల్టీ ప్రకారం రాయటం లేదు టౌన్ రేంజర్ దినేష్ కుమార్ రెడ్డి ఎస్టీలను చిన్న చూపు చూస్తూ రెడ్డి దెబ్బ ఎస్టీల అబ్బా అనే విధంగా ఆఫీసులోనికి రావనివ్వడం లేదు బయట నుండే బేరసారాలు సాగిస్తున్నాడు తయారు అయిన వస్తువును పట్టుకోవడానికి ఫారెస్ట్ వారికి అధికారం లేదు పెనాల్టీ రూపంలో మాత్రమే తయారుచేసిన వస్తువులకు వసూలు చేయవలెను అయినా వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు వారికి కులవృత్తి లేక నిరుపేద కుటుంబాలు ఇతరత్రా పనులు చేయలేక చాలా ఇబ్బంది పడుతున్నారు. పర్యావరణాన్ని కాపాడుతున్న ఇలాంటి వారిని ప్రోత్సహించాల్సింది పోయి వారిపై కేసులు పెట్టి బెదిరిస్తున్నారు కావున ప్రభుత్వం వారు గుర్తించి ఫారెస్ట్ అధికారుల నుండి వీరి జీవన విధానం సాగే విధంగా ప్రభుత్వం వారు పర్యావరణానికి ఉపయోగపడే ఎరుకల కురవృత్తి గంపలు బుట్టలు తడికలు అల్లి జీవించే వారిని ప్రభుత్వం వారు ప్రోత్సహించి వారికి ప్రభుత్వం ద్వారా రావలసిన అన్ని సదుపాయాలు కల్పించవల్లి కోరుచున్నారు లేనియెడల ఫారెస్ట్ ఆఫీసును ముట్టడిస్తామని ప్రజలు వాపోయారు.



# మారెమ్మ దేవత దేవర మహెూత్సవమునకు హాజరైన టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి.

ఆంధ్ర ప్రగతి బేతంచెర్ల ఫిబ్రవరి 13:
నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం బుగ్గానపల్లె తాండ గ్రామంలో శ్రీదేవిలాల్ మహారాజ్ ఆదిపరాశ మారెమ్మ దేవత పెద్దదేవర మహెూత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు ఎం. లక్ష్మీ నాయక్ ఆయన పెద్ద కుమారుడు నాయక్, ఆయన రెండవ కుమారుడు న్యాయవాది యం,నాయక్, బంధుమిత్రులు కార్యక్రమంలో పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. తదనంతరం తాతిరెడ్డి తులసి రెడ్డిని, కాపు సామాజిక వర్గం నాయకుడు చింతల సుబ్బరాయుడుని శాలువాతో సత్కరించి పూలమాలలతో స్వాగతం పలికారు . వీరితోపాటు పెద్ద దేవర మహెూత్సవ కార్యక్రమంలో కాంట్రాక్టర్ రామకృష్ణ యాదవ్, న్యాయవాది డా. జి. బాలస్వామి, హేమేశ్ రెడ్డి, మైనార్టీ నాయకుడు ఎస్ హిమామ్ హుస్సేన్, మరియు టి.టి.ఆర్ అసోసియేట్ సభ్యులు విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# రథసప్తమి సందర్భంగా ఈ నెల 16న సామూహిక సూర్య నమస్కారములు.

ఆంధ్ర ప్రగతి కర్నూలు ఫిబ్రవరి 13:
రథసప్తమి సందర్భంగా ఈ నెల 16న ఉదయం 8-00 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు శివారులోని బి.తాండ్రపాడులోని క్రెడో పాఠశాల నందు ఆదిత్య హృదయం పారాయణం, సామూహిక సూర్య నమస్కారములు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, క్రెడో పాఠశాల కరెస్పాండెట్ శ్రావ్యాకార్తిక్ లలితా పీఠం పీఠాధిపతులు గురు మేడా సుబ్రహ్మణ్యం స్వామి, ధర్మ ప్రచార మండలి సభ్యులు అనంత అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సూర్య నమస్కారములు, యోగా చేయడం వలన విద్యార్థులలో ఏకాగ్రతతో పాటు జ్ఞాపక శక్తి, వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని, అందుకే తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య హృదయం పుస్తక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్.వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రాలకు భవనాల పరిశీలన.

**-జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 13:
వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎస్.వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈవీఎంల భద్రతా రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలకు అవసరమయ్యే భవనాలను జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు పరిశీలించారు. మంగళవారం అయ్యలూరు మెట్ట సమీపంలోని ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీలలోని భవనాలను జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలిసి పరిశీలించారు.
వచ్చే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గాల వారీగా పోలింగ్ పిదప ఈవీఎంల భద్రతా భవనాలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలకు అవసరమయ్యే భవనాలను కలెక్టర్, ఎస్పీలు పరిశీలించారు. ఎస్.వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలోని అబ్దుల్ కలాం బ్లాక్ లో 13 రూములు, సి బ్లాక్ లో 12 రూములు స్ట్రాంగ్, ఓట్ల లెక్కింపు కేంద్రాలకు విడివిడిగా గుర్తించిన భవనాలను పరిశీలించారు. ఒక్కో నియోజకవర్గానికి అసెంబ్లీకి రెండు భవనాలు, పార్లమెంట్ కు రెండు భవనాలు చొప్పున నాలుగు భవనాలు, ఆరు నియోజకవర్గాలకు 24 భవనాలతో పాటు అన్ని నియోజకవర్గాల పోలింగ్ సిబ్బందికి, సెక్యూరిటీ సిబ్బందికి అవసరమయ్యే భవనాలను కూడా పరిశీలించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. నంద్యాల తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు వారి వెంట ఉన్నారు.

# వలరనబుల్ మ్యాపింగ్ రిపోర్ట్ లు ఇవ్వండి.

**-జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 13:
రాబోయే సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు వలరనబుల్ మ్యాపింగ్ రిపోర్ట్ -2 ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సమర్థవంత నిర్వహణపై నోడల్ అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో రాబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల (వలరనబుల్ మ్యాపింగ్) రిపోర్టులు సమర్పించాలని రిటర్నింగ్ అధికారులు, పోలీసు అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను పరిగణలోకి తీసుకొని వలరనబుల్ మ్యాపింగ్ రిపోర్టులను సిద్ధం చేసి పంపాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల బృందాలకు ఈ నెలాఖరులోగా అన్ని శిక్షణలు పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న అన్ని రకాల ఫారంలను వెంటనే పూర్తి చేసి అర్హులైన వారిని ఓటర్ల జాబితాలో నమోదు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే వీడియో వ్యూయింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సెర్వైలెన్స్ తదితర టీమ్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయా బృందాలు నిర్వహించాల్సిన విధులపై సమగ్ర అవగాహన కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కు లక్ష రూపాయల విరాళం ప్రకటించిన రిటైర్డ్ లేబర్ ఆఫీసర్ బూసిరెడ్డి వెంకటరెడ్డి

గుంటూరు
ఎందరో పేదలకు సహాయ సహకారాలు అందిస్తూ క్షణికావేశం లో ఆత్మహత్య లకు పాల్పడుతున్న అనేకమంది యువతీ యువకులకు నేనున్నాను అంటూ సహకారం అందింస్తున్న స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ యొక్క కార్యక్రమాలను తెలుసుకొని,వారు చేస్తున్న సేవ నచ్చి ఇంకా ఫౌండేషన్ ను ముందుకు తీసుకువెళ్లడం కోసం లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించిన రిటైర్డ్ లేబర్ ఆఫీసర్ బూసిరెడ్డి వెంకటరెడ్డి., అలానే ఇంకా ఇంకా ముందు రోజుల్లో సపోర్ట్ చేస్తానని చెప్పి మీతో కలిసి నడుస్తానని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ ఈదా శామ్యూల్ రెడ్డి, డైరెక్టర్ ఈదా అంజిరెడ్డి వారికి ధన్యవాదాలు తెలియజేసి ఇది చాలా ఆనందించవలసిన అంశం అని అన్నారు.

# మహిళలకై ప్రత్యేక బ్యాంక్ ప్రారంభం.

**- నంద్యాలలో నూతనంగా జనని మాక్స్ లిమిటెడ్ నూతన బ్రాంచి ప్రారంభం.**








ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 13:
నంద్యాల పట్టణంలో మహిళలకై నూతనంగా జనని మాక్స్ లిమిటెడ్ నూతన బ్రాంచి ప్రారంభించినట్లు బ్యాంక్ సిఇఓ రమణ తెలిపారు. పట్టణంలోని సాయిబాబానగర్ కేబిఎస్ కాలనీ నందు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇంటి ఆదినారాయణతో పాటు పుర ప్రముఖులతో బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ సిఇఓ రమణ మాట్లాడుతూ జనని మాక్స్ యందు రోజు వారి పొదుపులు, నెలవారి పొదుపులు చేసుకున్నవారికి 12 శాతం అనగా రూపాయి పొదుపుపై వడ్డీ ఇవ్వడం జరుగుతుందని అలాగే పొదుపులపై మూడు రెట్లు అప్పు సౌకర్యం దొరుకుతుందని, ఎఫ్డిలు, ఆర్డిలకు 9 నుండి 12 శాతం వడ్డీ లభిస్తుందని ఆయన తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా కోవెలకుంట్ల, ఆళ్ళగడ్డ, చాగలమర్రి పట్టణాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న "జననీ కోఆపరేటివ్ బ్యాంకు ఇప్పుడు మన నంద్యాల పట్టణంలో ప్రారంభించామన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో నంద్యాల బిజెపి నియోజకవర్గ కన్వీనర్ అభిరుచి మధు, పుర ప్రముఖులు కశెట్టి కృష్ణమూర్తి, భాజపా జిల్లా ఉపాధ్యక్షులు నరసింహా గౌడు, మహిళా నాయకురాలు పూజారి చెన్నమ్మ, సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, బాలమురళి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 13:
నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ హాస్పిటల్ సూపరిండెంట్ ప్రసాద్ కు వినతిపత్రం ఇచ్చామని ఏఐ వైఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నంద్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రికి నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆరు నియోజకవర్గాల ప్రజలు నిత్యం వైద్య సేవల కోసం వస్తూ ఉంటారు. అయితే ప్రభుత్వ హాస్పిటల్ లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో హాస్పటల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్నటువంటి టాయిలెట్స్ చాలా అపరిశుభ్రంగా ఉన్నాయని, అంతేకాకుండా వైద్యం కోసం వచ్చినటువంటి పేద ప్రజలు ఆ టాయిలెట్స్ లోకి వెళ్లడానికి కూడా చాలా ఇబ్బందికర పరిస్తితులు నెలకొంటున్నాయని,చెడు వాసన ఎక్కువగా వస్తుందని వారు తెలిపారు.ఇందుకు ప్రధాన కారణం హాస్పిటల్లో ఉన్నటువంటి టాయిలెట్స్ లో నీటి వసతి సక్రమంగా లేకపోవడమేనని వారన్నారు.గర్భిణీ స్త్రీలు టాయిలెట్స్ కూడా వెళ్లకుండా చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.కావున తక్షణమే హాస్పిటల్ అధికారులు స్పందించి నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో టాయిలెట్స్ తక్షణమే శుభ్రం చేయించి, వాటర్ సప్లై సక్రమంగా అందుబాటులోకి తెప్పించి, పేద రోగులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మధు,పెద్దారెడ్డి లు పాల్గొన్నారు

# సుంకేసులలో గొడవకు కారణమైన ముద్దాయిలపై కఠిన చర్యలు తీసుకోండి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 13:
ఫిబ్రవరి 4వతేదీన అవుకు మండలం సుంకేసుల గ్రామంలో పొలాలకు నీరు పెట్టుకునే విషయం లో బోయకులం మరియు ఇతర బీసీకులానికి చెందిన వారు పొలాల దగ్గర వాదించుకోవటం జరిగి ఇంటికి రావటం జరిగింది. ఆ తరువాత కొద్దిసేపటికే బోయవారి ఇళ్లపై పడి కొడవళ్ళతో దాడి చేయటంతో ఇద్దరు బోయలకు తీవ్రగాయాలు కావటంతో అదే రోజు ఔక్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చి నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేరటం జరిగింది .కానీ అవతలివారు కూడా కంప్లైంట్ చేస్తే వారి కేసుకుడా తీసుకోవటం జరిగింది ఇది అన్యాయమని ఈ విషయమై జిల్లా ఎస్పీ కల్పించుకొని విచారణ చేసి కత్తులతో దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న,రాష్ట్ర ఉపాధ్యక్షులు టి జి నాగేశ్వరరావు ,వాయిస్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ మురళి కృష్ణ,ప్రధాన కార్యదర్శి డీకయ్య బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.



## జిల్లా కలెక్టర్ ను కలిసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్, జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 13:
నంద్యాల జిల్లాలో పర్యటిస్తున్న ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు ని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. జిల్లాలో రెండు రోజుల పర్యటనలో గిరిజనుల నుంచి వచ్చిన వినితుల సమస్యల గురించి వారి దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ను వడిత్యా శంకర్ నాయక్ కోరారు.కలెక్టర్ గారు సానుకూలంగా స్పందిస్తూ గిరిజన ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ చేసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకుని వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. ఎస్టి కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ గారితో పాటు జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, జాతీయ ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయక్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు రవీంద్ర నాయక్ సోషల్ మీడియా అధ్యక్షుడు హనుమంతు నాయక్, కటారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 16వ తేదీ న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 13:
రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం 26,000 చెల్లించాలని, కౌలు రైతులకు పంట రుణాలు, పంట నష్టం, ఇన్సూరెన్స్ సౌకర్యం భూ యజమానితో సంబంధం లేకుండా కల్పించాలని, ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి, రోజు వేతనం 600 చెల్లించాలని, ట్రాన్స్ పోర్ట్ కార్మికుల మెడపై పెట్టిన కత్తి హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను కొనసాగించాలని కోరుతూ ఫిబ్రవరి 16వ తారీఖున గ్రామీణ బంద్, ట్రాన్స్ పోర్ట్ సమ్మె, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి , రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, టిఎన్టియుసి ఆధ్వర్యంలో రౌండ్టేబుల్ సమావేశం జరిగింది.
ఈ సమావేశం ఏఐటియుసి నంద్యాల పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసల అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య, రైత్సంగం జిల్లా కార్యదర్శి సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు ,టి ఎన్ టి యు సి కార్యదర్శి శ్రీరాములు, ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి శివ బాల కృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు ,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్ ,రై సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు ,సుబ్బమ్మ ,వరలక్ష్మి, సుశీలమ్మ ,రమేష్ ,ఆనంద్, బాలవర్ధి తదితరులు పాల్గొన్నారు.




# వైసీపీని ఓడించడమే లక్ష్యంగా కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలి.

**-తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి.**

**-వైసిపి పార్టీని ఓడించడానికి సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 13:
రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమును స్వర్ణాంధ్రప్రదేశ్గా మార్చుకోవాలి అంటే ఒక తెలుగుదేశం పార్టీతోనేసాధ్యమవుతుంది. ఆంధ్రప్రదేశ్లో ఇంతవరకు రాజధాని ఎక్కడ అని అడిగితే జగన్మోహన్ రెడ్డి ఏమి సమాధానం చెప్తారు? నేటికీ ప్రజలకు అర్థం కాని పరిస్థితి నేడు రాష్ట్రంలో చీకటి పాలన సాగుతుంది అన్నారు ఇప్పటికే రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. అందుకే మనయువనేత నారా లోకేష్ ఎన్నికల సమర శంఖారావం పూరించాడు. శంఖారావమునకు ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలి వెళుతున్నారు, కార్యకర్తలారా కలిసి పోదాం! వైసిపి అరాచక దోపిడి పాలకులను ఇంటికి పంపుదాం. ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజాకంటకులపై పూరిస్తున్న సమర శంఖారావంను ఆశీర్వదించండి. యువనేత నారా లోకేష్ బాబు కి అండగా నిలబడదాం.వైసిపి దుర్మార్గపు పరిపాలనను తరిమేద్దాం.. దౌర్జన్యకాండను అంతమొందిద్దాం , బెదిరింపులు,బాధింపులు గంజాయి, బ్లేడ్ బ్యాచ్ దోపిడీదారుల నుండి ప్రజానీకానికి విముక్తిని కలిగిద్దాం! రండి!! తరలి రండి! కదలండి!అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎన్నికల సమర శంఖారావం పూరించిన మన నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలుగుదేశం అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా యుద్ధభేరి మోగించాడు. అందుకు ఎన్నికల రణరంగానికి కార్యాచరణకు కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి పిలుపునిచ్చారు.




# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి.






ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 13:
నంద్యాల ఫిబ్రవరి 13 మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమ్మె కాలంలో మా న్యాయమైన కోరికలను తీరుస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తమ న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరించాలని పారిశుద్ధ కార్మికులు ఏఐటియుసిగా డిమాండ్ చేశారు సమ్మె కాలంలో వేతనాన్ని చెల్లిస్తామని ఇప్పటివరకు అతిగతి లేదన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా నంద్యాల మున్సిపాలిటీ చైర్ పర్సన్ మాబున్నీసా కు ఏఐటియుసి పారిశుద్ధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మబ్బున్నిసా మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికుల సమస్యలను మున్సిపాల్ చైర్పర్సన్ మాబున్నీసా దృష్టికి తీసుకెళ్లగా తన పరిధిలో ఉండే సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కే ప్రసాద్ అధ్యక్షుడు కే రంజిత్ కుమార్,కార్యదర్శి ప్రతాప్,ఉప కార్యదర్శి జే చిన్నమ్మ,సలహాదారుడు మస్తానయ్య, ట్రెజరీ మంగమ్మ,మద్దయ్య, జయమ్మ,ఓబులేసు,కమలాకరశివరాముడు, తదితరులు పాల్గొన్నారు

# గిరిజనుల అభ్యున్నతే ధ్యేయం.

**-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 13:
రాష్ట్రంలోని గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా కేంద్రంలోనిస్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజనుల చైతన్యమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా ఎస్టీ కమిషన్ను ఏర్పాటు చేసి గిరిజనుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తుందన్నారు. విద్య వైద్య రంగాలలో అనేక సంస్కరణలు చేసిన ప్రభుత్వం గిరిజనులకు మౌలిక సదుపాయాల కల్పనలో పెద్దపీట వేసిందన్నారు. మునుపెన్నడూ లేని విధంగా గిరిజనుల భూ యజమానుల హక్కుల కోసం ఆర్ ఓ ఎఫ్ ఆర్ ను ప్రవేశపెట్టి గిరిజనులను యజమానులుగా తయారు చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. అంతేకాకుండా పదవుల్లో, పనుల్లో 50% పైగా రిజర్వేషన్లను కల్పించి నాయకులుగా తీర్చిదిద్ది సామాజిక న్యాయం చేశారన్నారు. గత ప్రభుత్వంలో గిరిజనాభివృద్ధికి ఐదేళ్ల కాలంలో రూ 5 వేల కోట్లు వేచిస్తే నేడు రూ 20 వేల కోట్ల పైగా నిధులను వెచ్చించిందన్నారు.
ఈ సమావేశంలో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, జాతీయ ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, విద్యార్థి విభాగం రాయలసీమ ఇన్చార్జి రవీంద్ర నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఉషనయ్య సోషల్ మీడియా ఇన్చార్జ్ హనుమంతు నాయక్, మరియు తదితరులు ఉన్నారు.